క్లుప్తంగా

సీపీఆర్ పై అవగాహన

బయ్యారం: అత్యవసర సమయంలో సీపీఆర్ చేసే విధానంపై గురువారం బయ్యారం పోలీస్‌స్టేషన్‌లో గార్ల–బయ్యారం పోలీస్ సిబ్బందికి బయ్యారం వైద్యాధికారి సాగర్ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా సీపీఆర్ చేసి ప్రాణాలను ఎలా రక్షించవచ్చనే అంశంపై వైద్యాధికారి వివరించారు. కార్యక్రమంలో గార్ల–బయ్యారం సీఐ బాలాజీ, బయ్యారం, గార్ల ఎస్సైలు రమాదేవి, వెంకన్న, ఏఎస్సై రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

వైద్యానికి బీఆర్‌ఎస్ ప్రభుత్వం పెద్దపీట

మరిపెడ రూరల్: బీఆర్‌ఎస్ ప్రభుత్వం వైద్యానికి పెద్దపీట వేసిందని మరిపెడ మున్సిపల్ చైర్‌పర్సన్ గుగులోతు సింధూర అన్నారు. మరిపెడ మున్సిపాలిటీకి చెందిన బొడ్డు మాధవి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో 2.5 బరువు ఉన్న పండంటి ఆడబిడ్డకు జన్మనిచ్చింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్, మండల వైద్యాధికారి గుగులోతు రవినాయక్ ఆధ్వర్యంలో మాధవికి కేసీఆర్ కిట్టును గురువారం అందజేశారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఎన్ఎం సరళ, ఆశాలు పాల్గొన్నారు.

రైతులను ఆదుకోవాలి

కొత్తగూడ: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని ఆదివాసీ సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లెల కృష్ణ కోరారు. మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అకాల వర్షాలతో ఏజెన్సీ రైతులు తీవ్రంగా నష్టపోయారని అన్నారు. ప్రతీ ఎకరానికి రూ.20వేల చొప్పున రెవెన్యూ రికార్డులతో సంబంధం లేకుండా వ్యవసాయ, రెవెన్యూ అధికారుల సర్వే రిపోర్టుల ఆధారంగా పరిహారం అందించాలని డిమాండ్ చేశారు. సమావేశంలో ప్రకాష్, సురెందర్, సమ్మయ్య, నవీన్ పాల్గొన్నారు.

రాంసింగ్ బాబా బ్రహ్మోత్సవాలు ప్రారంభం



డోర్నకల్: లింబ్యాతండా గ్రామపంచాయతీ పరిధిలోని రాజమాత సమేత శ్రీవేంకటేశ్వర స్వామి(రాంసింగ్ బాబా) ఆలయ బ్రహ్మోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ పరిసరాల్లో పారువేట కార్యక్రమం నిర్వహించారు. శుక్రవారం బ్రహ్మోత్సవాల్లో కీలక కార్యక్రమాలను నిర్వహించనున్నారు.

వ్యాపారులు ఫేక్ కాల్స్‌తో మోసపోవద్దు

డోర్నకల్: ట్రేడ్ లైసెన్స్ రెన్యూవల్ చేసుకోవాలంటూ వస్తున్న ఫోన్ కాల్‌పై వ్యాపారులు అప్రమత్తంగా ఉండాలని డోర్నకల్ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు హెచ్చరించారు. స్థానిక మున్సిపల్ కార్యాలయంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ట్రేడ్ లైసెన్స్‌ను ఆన్‌లైన్‌లో వెంటనే రెన్యూవల్ చేయించుకోవాలని లేనిచో లైసెన్స్ రద్దు చేస్తామంటూ వ్యాపారులకు గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్ చేస్తున్నట్లు తమకు సమాచారం అందిందన్నారు. వ్యాపారులు ఫేక్ కాల్స్‌ను నమ్మొద్దని, నేరుగా కార్యాలయానికి వచ్చి ట్రేడ్ లైసెన్స్‌ను పునరుద్ధరించుకోవాలని లేదా తమ సిబ్బందిని సంప్రదించాలని కమిషనర్ సూచించారు.

దాడిని ఖండిస్తున్నాం..

గార్ల: నల్లగొండ కలెక్టరేట్‌లో జాతీయ మైనారిటీ కమిషన్ సభ్యురాలు సయ్యద్ షహాజాదీపై ఎంఐఎంకు చెందిన రజీయుద్దీన్ దాడికి పాల్పడడం హేయమైన చర్య అని బీజేపీ మైనార్టీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి విమల్ కుమార్‌జైన్ పేర్కొన్నారు. గురువారం గార్లలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వం మైనార్టీల సంక్షేమం కోసం అమలు చేస్తున్న 15సూత్రాల పథకాలపై కలెక్టరేట్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో షహాజాదీ మాట్లాడుతుండగా ఎంఐఎం నాయకుడు రజీయుద్దీన్ ఆమెపై దాడికి పాల్పడటమే కాకుండా, అడ్డు వచ్చిన ఆమె పీఏ రాజ్‌కుమార్‌పై చేయి చేసుకోవడం పిరికిపంద చర్య అన్నారు. రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్న ఆమెపై దాడికి పాల్పడిన రజీయుద్దీన్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.

ప్రభుత్వ పథకాలపై కళాజాతా

నెల్లికుదురు: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టి అందిస్తున్న పలు సంక్షేమ పథకాలను వివరిస్తూ కళాజాతా ద్వారా తెలంగాణ సాంస్కృతిక సారధి భిక్కి యాదయ్య బృందం ప్రచారం చేశారు. డీపీఆర్‌ఓ ఆదేశాలమేరకు మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో గురువారం పథకాలతో పాటు సీజనల్ వ్యాధులు, వడ దెబ్బ సోకకుండా తీసుకునే జాగ్రత్తలపై నాటికలు, పాటరూపంలో అవగాహన కల్పించారు. సర్పంచ్ యాదగిరిరెడ్డి, కళాకారులు రవీందర్ గౌడ్, సత్యనారాయణ, యుగేందర్, నరేష్, పరమేష్, కీర్తి పాల్గొన్నారు.

ప్రతి వార్డుకు రూ.కోటి కేటాయించాలి



కలెక్టర్‌కు విషయాన్ని వివరిస్తున్న మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు, కౌన్సిలర్లు

మహబూబాబాద్: మానుకోట మున్సిపాలిటీకి సీఎం కేసీఆర్ కేటాయించిన రూ.50 కోట్ల నిధుల్లో ప్రతి వార్డుకు రూ.కోటి కేటాయించాలని మున్సిపల్ ఫ్లోర్ లీడర్లు బి.అజయ్‌సారథిరెడ్డి, సూర్నపు సోమయ్య బీఆర్‌ఎస్ కౌన్సిలర్ ఎడ్ల వేణుమాదవ్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ పోతురాజు డిమాండ్ చేశారు. బీఆర్‌ఎస్, కాంగ్రెస్, సీపీఐ, సీపీఎం కౌన్సిలర్ల ఆధ్వర్యంలో గురువారం కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ శశాంకకు వినతి పత్రం అందచేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆనిధుల విషయంలో కౌన్సిలర్లను కూడా పరిగణలోకి తీసుకుని పనుల ఎంపిక బాధ్యత అప్పగించాలన్నారు. విలీన గ్రామాలకు, శివారు కాలనీలు ఉన్న వార్డులకు అదనంగా నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఆనిధుల విషయంలో కౌన్సిలర్ల ప్రమేయం లేకుండా ఎమ్మెల్యే వార్డుల్లో తిరుగుతూ పనుల ప్రతిపాదనలు తయారు చేయడం సరికాదన్నారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఏకపక్ష నిర్ణయం తీసుకోవడం సరికాదని వారితో పాటు చైర్మన్, వైస్ చైర్మన్, కమిషనర్ కూడా వార్డుల్లో తిరగడం ఎంత వరకు సమజసమన్నారు. ఆనిధుల విషయంలో ఎమ్మెల్యే తీరుకు అడ్డుకట్ట వేయకపోతే ఆందోళనలు తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. నిధులు పెద్దగా లేక వార్డుల్లో పనులు చేయలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో హరిసింగ్, బుజ్జి వెంకన్న, విజయమ్మ, భూక్యశ్రీను. జగన్, కోడి నాగలక్ష్మి, విజయ, కోఆప్షన్ సభ్యుడు నిమ్మల శ్రీనివాస్ పాల్గొన్నారు.

1నుంచి లక్ష్మీనారాయణస్వామి బ్రహ్మోత్సవాలు

గూడూరు: మండల కేంద్రంలో కాకతీయుల కాలంలో నిర్మించిన శ్రీలక్ష్మీనారాయణస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు మే 1వ తేదీ నుంచి 7వ తేదీ వరకు జరుగుతాయని ఆలయ కమిటీ చైర్మన్ ఏపూరు శ్యామ్‌సుందర్‌రెడ్డి, అధ్యక్షుడు, సర్పంచ్ నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని ఆలయంలో గురువారం బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్షిక బ్రహ్మోత్సవాల కరపత్రాలను ఆవిష్కరించారు.

మే 1న ఉదయం 6 గంటలకు తోళక్కంతో ద్రావిడ వేద పారాయణం, అధ్యయనోత్సవం ప్రారంభం, 2న ఉదయం 7 గంటలకు బాలభోగముతో దివ్య ప్రబంధ సేవాకాలం, సాయంత్రం 7 గంటలకు సామూహిక లక్ష్మీ అష్టోత్తర శత నామావళి, 3న ఉదయం బాలభోగము, సాయంత్రం శ్రీలక్ష్మీనారాయణస్వామి గరుడ వాహన సేవ (ఊరేగింపు)తో పరమపదోత్సవం జరుగుతుందని తెలిపారు. 4వ తేదీన ఉదయం నుంచి వేదపారాయణం, సాయంత్రం 5.30 గంటలకు బ్రహ్మోత్సవ ఆరంభం, శ్రీ విష్వక్సేనారాధనం, స్వస్తి పుణ్యాహవచనం, పుట్ట బంగారంతో అంకురార్పణం, హోమం, అగ్నిప్రతిష్ఠ, బలిహరణం, ధ్వజారోహణం(గరుడముద్ద)అనంతరం పల్లకీ సేవ ఉంటుంది. 5న ఉదయం బ్రహ్మోత్సవ పూజలు, సాయంత్రం 6 గంటలకు అశ్వవాహనంపై అమ్మవారి పల్లకీ సేవ, రాత్రి 8 గంటల నుంచి స్వామి తిరుకల్యాణోత్సవం, 6న ఉదయం 8 గంటలకు హనుమాన్ శోభాయాత్ర, సాయంత్రం 5 గంటలకు దేవాలయం చుట్టు ప్రభబండ్లు తిరుగుట, మే 7వ తేదీన ఉదయం 5 గంటలకు దోపు సేవ, 9 గంటలకు వసంతోత్సవం, సాయంత్రం 5 గంటలకు రథోత్సవం, శేషవాహనసేవ, సాయంత్రం 6 గంటలకు పుష్పయాగంతో ఉత్సవాలు పరిసమాప్తి అవుతాయని తెలిపారు.

కొనుగోలు కేంద్రాల్లోనే మద్దతు ధర



గూడూరు: కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎంపీపీ సుజాత



దంతాలపల్లి: తూకం వేస్తున్న జెడ్పీ వైస్ చైర్మన్

ప్రభుత్వం ఏర్పాటు చేస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాల్లోనే రైతులకు మద్దతు ధర లభిస్తుందని పలువురు ప్రజాప్రతినిధులు తెలిపారు. ఈక్రమంలో జిల్లా వ్యాప్తంగా గురువారం పలు మండలాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.. రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోవద్దని, కొనుగోలు కేంద్రాల్లో తమ ధాన్యం విక్రయించి, సకాలంలో మద్దతు ధర పొందాలని సూచించారు.

– సాక్షి నెట్‌వర్క్

కొనసాగుతున్న వీఓఏల నిరసన

సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించి, కనీస వేతనం ఇవ్వాలని వీఓఏలు చేస్తున్న నిరసన కార్యక్రమాలు కొనసాగుతున్నాయి.. ఈక్రమంలో గురువారం జిల్లా వ్యాప్తంగా పలు చోట్ల వీఓఏలు మోకాళ్లపై నిలబడి నిరసన తెలిపారు. వీరికి వివిధ సంఘాలు, పార్టీల నాయకులు సంఘీభావం తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్



గార్ల: మోకాళ్లపై నిరసన తెలుపుతున్న వీఓఏలు



గూడూరులో..

పూలే, అంబేడ్కర్ ఆశయ సాధనకు ఉద్యమం



మాట్లాడుతున్న ఎంవీ రమణ

నెహ్రూసెంటర్: దేశ సామాజిక విప్లవానికి సారథులుగా నిలిచిన మహాత్మజ్యోతిబా పూలే, అంబేడ్కర్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లి సాధించేందుకు ఉద్యమించాలని చేతివృత్తిదారుల సమన్వయ కమిటీ రాష్ట్ర కన్వీనర్ ఎంవీ రమణ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐఎంఏ హాల్‌లో గురువారం పూలే, అంబేడ్కర్ జనజాతర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని రద్దు చేయడానికి కుట్రలు చేస్తుందన్నారు. ప్రభుత్వరంగ సంస్థలను విక్రయించడం ద్వారా బడుగు బలహీన వర్గాల ప్రజలకు రిజర్వేషన్లు సమాధి చేస్తున్నారన్నారు. ఈ నెల 29న హైదరాబాద్‌లో జరిగే పూలే అంబేడ్కర్ జనజాతర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎల్‌హెచ్‌పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు బెల్లయ్య నాయక్, టీఎంఎం రాష్ట్ర అధ్యక్షుడు పిల్లి సుధాకర్, రాంమ్మూర్తి, అశోక్, వెంకన్న, వెంకన్న, లక్ష్మణ్, రాజన్న తదితరులు పాల్గొన్నారు.

కేసీఆర్ చలువతో తండాల్లో కంటి పరీక్షలు

డోర్నకల్: కేసీఆర్ చలువతోనే తండాల్లో కంటి వెలుగు శిబిరాల ద్వారా గిరిజనులకు కంటి పరీక్షలు చేస్తున్నారని ఎంపీపీ దరంసోత్ బాలునాయక్ అన్నారు. మండలంలోని తెల్లబండతండాలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు శిబిరాన్ని గురువారం ఎంపీపీ ప్రారంభించారు. సర్పంచ్ గుగులోత్ శ్రీను, ఉపసర్పంచ్ రఘు, వార్డు సభ్యులు ముకుంద, అమల, రాజేష్ పాల్గొన్నారు.

స్టేజితండాలో..

మరిపెడ రూరల్: మరిపెడ మండలం స్టేజితండా గ్రామ పంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన రెండో విడత కంటి వెలుగు శిబిరాన్ని సర్పంచ్ భీమానాయక్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల కోఆప్షన్ సభ్యుడు ఎండీ అబ్దుల్ మజీద్, వెంకట్‌తండా సర్పంచ్ గుగులోతు సూరనాయక్, ఉపసర్పంచ్ రాములమ్మమురళి, ఎంపీటీసీ బోడ చిట్టిఅమర్‌సింగ్, మంగిలాల్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే



విద్యార్థులను అభినందిస్తున్న సింధూర



మొట్ల తండాలో..

మరిపెడ రూరల్: మరిపెడ మున్సిపాలిటీ కేంద్రం సీతారాంపురం హైస్కూల్‌లో పలు అంగన్‌వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో ' ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డే'ను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైనా మున్సిపల్ చైర్‌పర్సన్ సింధూర ఐదు ఏళ్లు నిండిన పిల్లలకు ప్రీస్కూల్ సర్టిఫికెట్లు అందజేసి వారిని అభినందించారు. మరిపెడ మున్సిపల్ కమిషనర్ రాజు, రేఖ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మొట్ల తండాలో..

మహబూబాబాద్ రూరల్ : ఐసీడీఎస్ కంబాలపల్లి సెక్టార్ సూపర్ వైజర్ జ్యోతి మొట్ల తండాలోని అంగన్ వాడీలో గురువారం నిర్వహించిన ప్రీ స్కూల్ గ్రాడ్యుయేషన్ డేలో పాల్గొన్నారు. విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు. నీలిమ, లక్ష్మి పాల్గొన్నారు.

దంతాలపల్లి: మండలకేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో అంగన్‌వాడీ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన ప్రీ స్కూల్ యానివల్ డేలో సర్పంచ్ దర్శనాల సుస్మిత పాల్గొన్నారు. విద్యార్థులకు ధ్రువపత్రాలు అందించారు. ఎంపీటీసీ యాకన్న, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ సుధ, కార్యదర్శి అక్షికాంత్ పాల్గొన్నారు.

కార్మికులను వంచిస్తున్న కేంద్రం



తొర్రూరు: పోస్టర్లు ఆవిష్కరిస్తున్న నాయకులు

తొర్రూరు: కేంద్ర ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలతో కార్మికులను వంచిస్తుందని ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కొత్తపల్లి రవి అన్నారు. గురువారం డివిజన్ కేంద్రంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మేడే పోస్టర్లను ఆవిష్కరించారు. రవి మాట్లాడుతూ కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తూ కార్మికుల హక్కులను కేంద్రం కాలరాస్తుందన్నారు. కార్యక్రమంలో నాయకులు చింతా నవీన్, మంగళపల్లి ప్రసాద్, వెంకన్న, సాయిలు, లక్ష్మయ్య, రామ్మూర్తి, శ్రీరాములు, నవీన్ పాల్గొన్నారు.

మే డేను పండుగలా నిర్వహించాలి

నెహ్రూసెంటర్: ప్రపంచ కార్మికుల దినోత్సవం మేడే వేడుకలను కార్మికులు పండుగలా నిర్వహించుకోవాలని ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి రేషపల్లి నవీన్ పిలుపునిచ్చారు. జిల్లా కేంద్రంలోని సంఘ కార్యాలయంలో గురువారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రవి, దస్తగిరి, బాలాజీ, మైబెల్లి, రాజు, బిచ్యా, సునీత, కవిత, సిరి పాల్గొన్నారు.

సభను జయప్రదం చేయాలి



వాల్‌పోస్టర్ ఆవిష్కరిస్తున్న డీఎస్పీ నాయకులు

మహబూబాబాద్ అర్బన్: డాక్టర్ విశారాదన్ మహారాజ్ నిర్వహించిన స్వరాజ్య పాదయాత్ర ఈనెల 30వ తేదీన హైదరాబాద్ నగరంలో ముగియనుందని, ఈసభను జయప్రదం చేయాలని డీఎస్పీ రాష్ట్ర కమిటీ సభ్యుడు కృష్ణనాయక్ పిలుపునిచ్చారు. జిల్లాకేంద్రంలోని గురువారం పాదయాత్ర వాల్‌పోస్టర్లను డీఎస్పీ నాయకులు ఆవిష్కరించారు. కార్యక్రమంలో డీఎస్పీ జిల్లా ఉపాధ్యక్షులు దాసరి లక్ష్మీనివాస్ మహారాజ్, ప్రధాన కార్యదర్శి ఐలపాక వెంకన్నమహారాజ్, శ్రీకాంత్‌మహారాజ్, తదితరులు పాల్గొన్నారు.

నియామకం



మహబూబాబాద్ రూరల్: కాంగ్రెస్ కిసాన్ సెల్ సూర్యాపేట, జనగాం జిల్లాల ఇన్‌చార్జ్‌గా పెరుమాండ్ల గుట్టయ్య గౌడ్ నియామకం అయ్యారు. నెల్లికుదురు మండలం నైనాల ఎంపీటీసీగా, కాంగ్రెస్ కిసాన్ సెల్ రాష్ట్ర కో ఆర్డినేటర్‌గా ఉన్న గుట్టయ్యకు అదనంగా కాంగ్రెస్ కిసాన్ సెల్ సూర్యాపేట, జనగాం జిల్లాల బాధ్యతలను అప్పగిస్తూ టీపీసీ కిసాన్ సెల్ రాష్ట్ర అధ్యక్షుడు అన్వేష్ రెడ్డి గురువారం నియమించారు.

క్రైమ్ కార్నర్..

ద్విచక్రవాహనం అదుపుతప్పి వ్యక్తి మృతి

మరిపెడ రూరల్: ద్విచక్రవాహనం అదుపు తప్పి ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మరిపెడ మండలం ఎడ్జెర్ల శివారులో బుధవారం రాత్రి జరిగింది. మరిపెడ ఎస్సై పవన్, స్థానికులు గురువారం తెలిపిన కథనం ప్రకారం.. సీరోలు మండలం కాంపెల్లి శివారు బీల్యాతండాకు చెందిన బోడ రమేష్ (40) తన అత్తగారు ఊరు మరిపెడ మండలం ఎడ్జెర్ల శివారు పూసలతండాకు పనుల నిమిత్తం బుధవారం ఉదయం బైక్‌పై వచ్చాడు. తిరిగి అదేరోజు రాత్రి స్వగ్రామం వెళ్తుండగా ఎడ్జెర్ల శివారులో బైక్ అదుపుతప్పి తలకు గాయాలయ్యాయి. దీంతో రమేష్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, కుమార్తె ఉన్నారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు ఎస్సై పవన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

యువకుడికి గాయాలు

డోర్నకల్: మండలంలోని తహసీల్దార్ బంజర గ్రామ సమీపంలో గురువారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడికి గాయాలయ్యాయి. గార్లకు చెందిన సిరిపంగి ఆకాశ్ ద్విచక్ర వాహనంపై ఖమ్మం వైపు వెళ్తుండగా ప్రమాదవశాత్తు కింద పడటంతో తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని 108వాహనంలో చికిత్స నిమిత్తం ఖమ్మం తరలించారు.

బూరుగుపాడులో విషాదం



వినోద్ మృతదేహం

డోర్నకల్: మండలంలోని బూరుగుపాడుకు చెందిన బాలుడు హైదరాబాద్‌లో మృతి చెందడంతో స్థానికంగా విషాదం నెలకొంది. గ్రామానికి చెందిన చెరుకుపల్లి నాగేశ్వర్‌రావు, రమాదేవి దంపతులు కొన్ని రోజుల క్రితం కూలీ పనుల కోసం హైదరాబాద్‌కు వెళ్లి హయత్‌నగర్‌లోని ఓ అపార్ట్‌మెంట్‌లో పని చేస్తున్నారు. వారికి కుమారు వినోద్ (13), కుమార్తె ఉన్నారు. కాగా ప్రమాదవశాత్తు వినోద్ నిర్మాణంలో ఉన్న బిల్డింగ్‌కు సంబంధించిన లిఫ్ట్ నుంచి జారి పడి తీవ్రంగా గాయపడ్డాడు. క్షతగాత్రుడిని ఆస్పత్రికి తీసుకెళ్లగా అప్పటికే బాలుడు మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యులు స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. బాలుడి మృతితో బూరుగుపాడులో విషాదఛాయలు అలుముకున్నాయి.

సంక్షిప్త సమాచారం..

బాధిత కుటుంబానికి పరామర్శ

కేసముద్రం: మండల కేంద్రానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీసెల్ మండల అధ్యక్షుడు కొండేటి కల్యాణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఈమేరకు ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ ఆదివాసీ వైస్ చైర్మన్ తేజావత్ బెల్లయ్యనాయక్, కాంగ్రెస్ పార్టీ ఓబీసీ జిల్లా అధ్యక్షుడు మేకల వీరన్నయాదవ్ బాధిత కుటుంబాన్ని గురువారం పరామర్శించి, ఆర్థిక సాయం, బియ్యం అందజేశారు. జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, హరినాయక్, భీమానాయక్ తదితరులు పాల్గొన్నారు.

పదవుల్లో కొనసాగలేకపోతున్నా..!

కురవి: మండలంలోని గుండ్రాతిమడుగు(విలేజి) శివారు పెద్దతండా జీపీకి చెందిన ఉప సర్పంచ్, 7వ వార్డు సభ్యుడు గుగులోత్ విజయ్ తాను పదవుల్లో కొనసాగలేకపోతున్నానని గురువారం ఎంపీడీఓ సరస్వతికి విన్నవించుకున్నారు. పెద్ద తండా జీపీ ఏడో వార్డు సభ్యుడిగా ఎన్నికై ఉప సర్పంచ్‌గా కొనసాగుతున్నానని పేర్కొన్నారు. తనపై నమ్మకం పెట్టుకున్న వార్డు ప్రజలకు సేవలు, గ్రామాభివృద్ధి పనులు సకాలంలో చేయలేకపోతున్నానని, తనను పదవులు నుంచి తొలగించాలని కోరాడు.

మూడు మొబైల్ ఫోన్ల అప్పగింత

మహబూబాబాద్ రూరల్ : వినియోగదారులు పోగొట్టుకున్న మూడు మొబైల్ ఫోన్ల ఆచూకీ కనుగొని వారికి అప్పగించామని మహబూబాబాద్ టౌన్ సీఐ సతీష్ గురువారం తెలిపారు. మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే బాధితులు సీఈఐఆర్ పోర్టల్లో వివరాల నమోదుతో ఫిర్యాదు చేస్తే మొబైల్ ఫోన్లు గుర్తించే అవకాశం ఉందన్నారు. కార్యక్రమంలో టౌన్ ఎస్సై విజయరాంకుమార్, రైటర్ సురేందర్ పాల్గొన్నారు.

స్ట్రీట్ వెండర్ల సమస్యలు పరిష్కరించాలి

మహబూబాబాద్: వీధి వ్యాపారులపై మోపిన పన్నుల భారాన్ని వెంటనే విరమించుకోవాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్ డిమాండ్ చేశారు. సీఐటీయూ ఆధ్వర్యంలో వీధి వ్యాపారులు స్థానిక మున్సిపాలిటీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వీధుల్లో చిరువ్యాపారం చేసుకుని జీవనం సాగించే స్ట్రీట్ వెండర్లపై రూ.3,600 మోపడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. స్ట్రీట్ వెండర్లకు వడ్డీ లేని రుణాలు ఇవ్వడంతో పాటు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాగన్న, శ్రీను, వెంకన్న, లక్ష్మీనారాయణ, రామకృష్ణ, రాజు పాల్గొన్నారు

రిజర్వేషన్లు తొలగిస్తామనడం సరికాదు

నెహ్రూసెంటర్: దేశంలో ముస్లింల రిజర్వేషన్లు రద్దు చేస్తామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రకటించడం సరికాదని ఎమ్మార్పీఎస్ టీఎస్ జిల్లా అధ్యక్షుడు కోండ్ర ఎల్లయ్య అన్నారు. జిల్లా కేంద్రంలో గురువారం నిర్వహించిన సంఘం సమావేశంలో ఎల్లయ్య మాట్లాడారు. రాజ్యాంగాన్ని కించపరిచే విధంగా దేశంలో అమలవుతున్న రిజర్వేషన్లను తొలగిస్తామనటం కేంద్ర ప్రభుత్వ ఏకపక్ష వైఖరికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి రిజర్వేషన్లపై పునరాలోచించాలని అన్నారు. ఈ సమావేశంలో ఉపేందర్, జయరాజ్, సతీష్, యశోద తదితరులు పాల్గొన్నారు.

ఆలయ వార్షికోత్సవం

డోర్నకల్: మండలంలోని చాప్లాతండా గ్రామపంచాయతీ పరిధిలోని నాగేంద్రస్వామి ఆలయంలో గురువారం రెండో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో హోమపూజతో పాటు వార్షికోత్సవ ప్రత్యేక పూజలు నిర్వహించారు. తండాకు చెందిన మహిళలు పెద్ద సంఖ్యలో తరలి వచ్చి బోనాలు చెల్లించారు. అనంతరం అన్నదానం చేశారు.

గుడిసె దగ్ధం

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధి గాంధీపురం శివారులో ఎంఆర్‌పీఎస్, న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకోగా బుధవారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు గుడిసెను దగ్ధం చేసిశారని గుడిసెవాసులు గురువారం తెలిపారు. పట్టణ పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు రాలేదని తెలిపారు.

గ్రామ కమిటీ ఎన్నిక

నెల్లికుదురు: బీఆర్‌ఎస్ పార్టీ మండల ఉపాధ్యక్ష పదవితోపాటు మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామ కమిటీ అధ్యక్ష పదవిని నియమించినట్లు బీఆర్‌ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పరుపాటి వెంకట్‌రెడ్డి తెలిపారు. మండల ఉపాధ్యక్షుడుగా ఎర్రబెల్లిగూడెం గ్రామానికి చెందిన భూండ్ల శ్రీను, అదే గ్రామ కమిటీ అధ్యక్షుడిగా గుండెబోయిన బాలకృష్ణను నియమించి గురువారం ప్రకటించినట్లు తెలిపారు.

పోస్టర్ల ఆవిష్కరణ

కేసముద్రం: మండల కేంద్రంలో ఇంటింటికీ సీపీఐ కార్యక్రమం పోస్టర్‌లను సీపీఐ జిల్లా కార్యదర్శి విజయసారథి గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ విధానాల వలన దేశంలోని వివిధ రంగాల్లో జరుగుతున్న అన్యాయాలను, దేశసమైక్యత, సమగ్రతలకు వాటిల్లే ప్రమాదాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి చొప్పరి శేఖర్, మండలసహాయ కార్యదర్శి మంద భాస్కర్, శ్రావణ్, ఉపేందర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మే డే పోస్టర్లు..

కేసముద్రం: మండల కేంద్రంలోని వ్యవసాయ మార్కెట్ ఆవరణంలో ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో మే డే పోస్టర్లను గురువారం ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఆసంఘం నాయకులు శివారపు శ్రీధర్ మాట్లాడారు. కార్యక్రమంలో ఏరియాక మిటీ అధ్యక్షుడు బట్టమేకల రాజు, మిట్టగడుపుల వెంకన్న, సూరయ్య తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం తరలించిన డబ్బులివ్వండి

దంతాలపల్లి: కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యం తరలించిన వాహనాల కిరాయి డబ్బులు ఇవ్వాలని కోరుతూ రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. మండలంలోని గున్నెపల్లిలో గురువారం సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రం నుంచి ధాన్యాన్ని మిల్లులకు సొంత ఖర్చులతో తరలించామని, సదరు డబ్బులు మళ్లీ వస్తాయని చెప్పారని, కానీ, నేటికీ రాలేదని ప్రారంభోత్సవానికి వచ్చిన నాయకులు, ప్రజాప్రతినిధులను నిలదీశారు. స్పందించిన నాయకులు డబ్బులు రాని రైతులు పేర్ల లిస్టు ఇస్తే వచ్చేలా చూస్తామని చెప్పారు. సర్పంచ్ గండి వెంకటనారయణ, జెడ్పీ వైస్‌చైర్మన్ నూకల వెంకటేశ్వరరెడ్డి, రాము, మల్లారెడ్డి, రాధిక, మహేందర్‌రెడ్డి, శ్రీనువాస్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, కిషన్, లింగన్న పాల్గొన్నారు.

పంచేంద్రియాలపై అవగాహన పెంచాలి

గూడూరు: ప్రతీ ఒక్కరికి పంచేంద్రియాలపై అవగాహన పెంచాలని డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష అన్నారు. మండలంలోని భూపతిపేట రైతు వేదికలో గురువారం అయోధ్యపురం, తీగలవేణి పీహెచ్‌సీల ఆధ్వర్యంలో గూడూరు, కొత్తగూడ, గంగారం మండలాల ఆశ కార్యకర్తలకు చెవి, ముక్కు, గొంతు, నోరు జాగ్రత్తలపై రెండో రోజు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మనిషి శరీరంలోని ఈ 5 భాగాలతో ఆరోగ్యం సిద్ధిస్తుందన్నారు. ఏ ఒక్కటి అనారోగ్యంగా మారినా ఇబ్బంది పడుతారన్నారు. ఇదే విధంగా గ్రామాల్లో తిరిగే ఆశ కార్యకర్తలకు వీటిపై తీసుకోవాల్సిన జాగ్రత్తలు, అవసరమైన వారికి చికిత్స అందించే ఆసుపత్రులపై వివరించారు. కార్యక్రమంలో డీపీహెచ్ఎన్ మంగమ్మ, హెచ్ఈఓ లోక్యా నాయక్, హెచ్‌వి హేమలత, పీహెచ్ఎన్ మెరీనా, రత్నకుమారి, అన్నామేరి, సిబ్బంది పాల్గొన్నారు.

భగీరథ మహర్షిని ఆదర్శంగా తీసుకోవాలి



వేడుకలో పాల్గొన్న నాయకులు

పెద్దవంగర: దివి నుంచి భువికి గంగను తీసుకొచ్చిన భగీరథ మహర్షిని అందరూ ఆదర్శంగా తీసుకోవాలని పాలకుర్తి దేవస్థాన చైర్మన్ వెనకదాసుల రామచంద్రయ్య శర్మ, సగర సంఘం మండల అధ్యక్షుడు దుంపల వేణుసాగర్‌లు అన్నారు. గురువారం మండల కేంద్రంలో సగర సంఘం ఆధ్వర్యంలో భగీరథ మహర్షి జయంతి వేడుకలు నిర్వహించారు. భగీరథుడు కృషి మారుపేరని, ఆయనను స్ఫూర్తిగా తీసుకుని సీఎం కేసీఆర్ తెలంగాణలో మిషన్ భగీరథ పథకానికి శ్రీకారం చుట్టారన్నారు. కార్యక్రమంలో నాయకులు శ్రీరాం సుధీర్‌కుమార్, అనుదీప్, రోశయ్య, బుచ్చయ్య, వెంకటరాములు, కిష్టయ్య, దేవయ్యలు పాల్గొన్నారు.